అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




5

మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 226 శనివారం 29 నవంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


# జిల్లాల పర్యటన

## పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్



**రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారు**

**డిసెంబర్ 1 నుంచి ఒక్కో జిల్లాలో ఒక్కోరోజు పర్యటించనున్న ముఖ్యమంత్రి**

**డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ముఖ్యమంత్రి పర్యటన**

**మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, నర్సంపేట, దేవరకొండలలో పర్యటన**

హైదరాబాద్,,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఆయన ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు ఆయన పర్యటన కొనసాగనుంది.

డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, డిసెంబర్ 2న ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, డిసెంబర్ 4న ఆదిలాబాద్, డిసెంబర్ 5న నర్సంపేట, డిసెంబర్ 6న నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతాల్లో ఆయన పర్యటన సాగుతుంది.

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. మూడు దఫాలుగా ఎన్నికలు జరగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు.

మొదటి దశ నామినేషన్లు నవంబర్ 27న ప్రారంభం కాగా పోలింగ్ డిసెంబర్ 11వ తేదీన జరగనుంది. రెండవ దశ నామినేషన్లు నవంబర్ 30న, మూడవ దశ నామినేషన్లు డిసెంబర్ 3న ప్రారంభం కానుండగా, రెండో దశ పోలింగ్ డిసెంబర్ 14న, మూడో దశ పోలింగ్ 17న జరగనుంది.

# కేంద్ర సహకారంతో అన్ స్టాపబుల్

## రాజధాని లో బ్యాంకులన్నీ ఒకేచోటకు



**రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష**

**అమరావతిలో పలు బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన**

అమరావతి,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**
రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతాది 2లో...

# కాళేశ్వరం పూర్తికాకనే కామారెడ్డికి సాగునీటి కష్టాలు

**బీఆర్ఎస్ హయాంలోనే నిధులు కేటాయించలేదు**

**-సీఎంకు కొడంగల్‌పై ఉన్న ప్రేమ కామారెడ్డిపై లేదు తూతూ మంత్రంగానే వరద నష్టపరిహారం**

**: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**42శాతం బీసీ రిజర్వేషన్లు అమలుచేయాలని కామారెడ్డిలో రైల్‌రోకో**



# ఉడుపి సుపరిపాలనకు కర్మభూమి

**ఉడుపిలో ప్రధాని మోదీ**

**: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం**

**కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ**


**ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు**

**లక్ష కంఠ భగవద్గీత పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు**

**ఉడుపి బీజేపీ సుపరిపాలనకు కర్మభూమి అని వ్యాఖ్య**



2లో.



2లో.

# భారత్‌కు పుతిన్ పర్యటన తేదీలు ఖరారు

**డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్**

**వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు**

**ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు**

**పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందు**

# ఏపీ ఉద్యోగుల ఈహెచ్ఎస్ కష్టాలకు చెక్..

**ఏడుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు**

**8 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశం**

**ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం**




అమరావతి,,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**
ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పథకం అమలులో ఉన్న దీర్ఘకాలిక లోపాలను సరిదిద్దేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. మిగతా 2లో...

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

**జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం**

**ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ**



రాయపూర్,,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**,మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. మిగతా 2లో...

# పురుగలన్నం లేకుండా కాపాడండి

**యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..**

**ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్**



హైదరాబాద్,,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**, మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. మిగతాది 2లో...

# హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి

**: కిషన్ రెడ్డి**



హైదరాబాద్,,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుతున్నాయని, వచ్చే ఫిబ్రవరిలోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

# పంచాయితీ ఎన్నికలను అడ్డుకోలేము




**స్థానిక ఎన్నికల జీవో 46పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ..**

**ఎన్నికల నిర్వహణకు తొలగిన అడ్డంకులు**

**ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం**

**ఆరు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

హైదరాబాద్,,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.46పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రస్తుత దశలో ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. మిగతా 2లో...

# ఉడుపి సుపరిపాలనకు కర్మభూమి

## ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం





ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, 'లక్ష కంఠ భగవద్గీత పఠనం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు నగరంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు ఆయనపై పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకృష్ణ మఠానికి చేరుకున్న మోదీకి, జగద్గురు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాల పౌరులతో కలిసి లక్ష మంది ఏకకాలంలో భగవద్గీతను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని కూడా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఉడుపి తనకు చాలా ప్రత్యేకమైన ప్రదేశమని అన్నారు. జనసంఘ్, భారతీయ జనతా పార్టీల సుపరిపాలన నమూనాకు ఉడుపి ఒక కర్మభూమి అని అభివర్ణించారు. 1968లోనే ఇక్కడి ప్రజలు జనసంఘ్ తరఫున వీఎస్ ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకొని సుపరిపాలనకు పునాది వేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. పర్యటనలో భాగంగా, కార్యక్రమానికి హాజరైన చిన్నారులు గీసిన చిత్రాలను వారి దగ్గర నుంచి సేకరించాలని ప్రధాని తన భద్రతా సిబ్బందిని కోరడం ప్రత్యేకంగా నిలిచింది.

# ఏపీ ఉద్యోగుల ఈహెచ్‌ఎస్ కష్టాలకు చెక్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీ 8 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వంలోని ఈ కమిటీలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యయ విభాగం కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈవోతో పాటు ఇద్దరు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు చోటు కల్పించారు. గత నెలలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈహెచ్‌ఎస్ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు తాజాగా కమిటీ ఏర్పాటైంది.ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడంపై ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్, ఏపీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి డీవీ రమణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిటీ నిర్దేశిత గడువులోగా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్య బిల్లుల ఆమోదంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, జిల్లాల్లో మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ. 50 వేల నుంచి లక్షకు పెంచాలని వారు కోరారు. అలాగే, వైద్యసేవల పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పైగా పెంచాలని, పదవీ విరమణ చేసిన సీపీఎస్ ఉద్యోగులకు కూడా ఆరోగ్య కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు.2013లో ప్రారంభమైన ఈహెచ్‌ఎస్ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 24 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. అయితే, ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పాత ప్యాకేజీ ధరల కారణంగా నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలు అందించడానికి విముఖత చూపుతున్నాయని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ సమస్యలన్నింటికీ కమిటీ నివేదికతో పరిష్కారం లభిస్తుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికలను అడ్డుకోలేము

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిర్దేశిస్తూ ప్రభుత్వం నవంబర్ 22న జీవో 46ను జారీ చేసింది. అయితే, ఈ జీవో చట్టవిరుద్ధంగా ఉందని, దీని ఆధారంగా ఎన్నికలు నిర్వహించకుండా నిలిపివేయాలని కోరుతూ పలు వెనుకబడిన కుల సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి.విచారణ సందర్భంగా, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక కోర్టులు జోక్యం చేసుకోలేవని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది చేసిన వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. సబ్-కేటగిరీ రిజర్వేషన్లు లేవనే కారణంతో ఎన్నికలను ఆపాలని కోరుతున్నారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారంపై ఆరు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# భారత్‌కు పుతిన్ పర్యటన తేదీలు ఖరారు

### డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్

**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌కు వస్తున్నారని, ఈ పర్యటన తేదీలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. రష్యా వార్తా సంస్థ క్రెమ్లిన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది.ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని, ఇది ఉభయ దేశాల పురోగతికి ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# పురుగలన్నం లేకుండా కాపాడండి

(మొదటి పేజీ తరువాయి)

సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు. కొమరం భీం ఆసిఫాబాద్ ఘటనపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం పూర్తికాకనే కామారెడ్డికి సాగునీటి కష్టాలు

**: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**42శాతం బీసీ రిజర్వేషన్లు అమలుచేయాలని కామారెడ్డిలో రైల్‌రోకో**

కామారెడ్డి,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీకి నిధులు కేటాయించలేకపోవడం వల్లనే పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, దాంతో కామారెడ్డికి సాగునీరు అందడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి కొడంగల్‌పై ఉన్న ప్రేమ కామారెడ్డిపై లేదని ఆరోపించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే కామారెడ్డితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు సైతం సాగునీరు అందుతుందని, కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళ్లేశ్వరం 22వ ప్యాకేజీకి రూ.1446 కోట్లు ప్రకటించి రూ.450 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు.

దాంతో పనులు చేయలేక ఇప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు అలాగే ఉందన్నారు. కామారెడ్డిలో వినాయక చవితి పండుగ రోజే వర్షాలు పడి అతలాకుతలమైతే ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తే వర్షాలు బందయిన తర్వాత వచ్చి పరామర్శించి తూతూ మంత్రంగా కుటుంబానికి రూ.11,000 నష్టపరిహారంలా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. వర్షం వస్తే కామారెడ్డిలో ఇంత అపారనష్టం జరగడానికి కారణమేమిటని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో పెట్టిన హైడ్రా మాదిరే కామారెడ్డిలో పెడితే మరోసారి వర్షం పడినా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదన్నారు. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే ఉండి కేంద్రం నుంచి వరద బాధితులకు ఎలాంటి సహాయాన్ని అందించలేకపోయారన్నారు.

ఇదే ప్రమాదం గుజరాత్‌లో జరిగితే లక్షల్లో నష్టపరి హారం ఇచ్చేవారని విమర్శించారు. కామారెడ్డి నాదని గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలుపై శ్రద్ధ పెట్టడం లేదని అన్నారు. ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చిన సీఎం.. కేంద్ర ప్రభుత్వంతో ఒక్కసారి కూడా బీసీ డిక్లరేషన్‌పై మాట్లాడి వినతిపత్రం ఇచ్చిన దాఖలాల్లేవన్నారు. తాను ఇప్పటివరకు రాష్ట్రంలోని 11 జిల్లాల్లో పర్యటించానని.. ఆదిలాబాద్, జుక్కల్‌లో రోడ్లు రవాణాకు అనుకూలంగా లేవని అన్నారు. వాటిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాయకులపై లేదా అని ప్రశ్నించారు. జుక్కల్ నియోజకవర్గంలో పత్తి పండించే రైతులు కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే స్పందించి జిన్నింగ్ మిల్లు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

# కేంద్ర సహకారంతో అన్ స్టాపబుల్

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని

కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.





## అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రగతి ఇక అన్‌స్టాపబుల్... ఈ ప్రయాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభించామని, 2028 నాటికి అద్భుతమైన నగరాన్ని నిర్మించి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో శుక్రవారం 15 బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలను పరుగులు పెట్టించే లక్ష్యంతో రూ.1,334 కోట్ల వ్యయంతో 15 ప్రతిష్ఠాత్మక ఆర్థిక సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేయడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, నాబార్డ్ వంటి దిగ్గజ సంస్థల రాకతో అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ శరవేగంగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. ఈ సంస్థల ద్వారా ప్రత్యక్షంగా 6,556 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో, అద్భుతమైన ఆర్కిటెక్చర్‌తో నిర్మించాలని ఆయన కోరారు.అమరావతికి కేవలం ఆర్థిక సంస్థలే కాకుండా ప్రపంచస్థాయి విద్యా, వైజ్ఞానిక సంస్థలు కూడా తరలివస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. విట్, ఎస్ఆర్ఎం వంటి విశ్వవిద్యాలయాలతో పాటు, క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కోసం క్వాంటం వ్యాలీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ ఆధ్వర్యంలో కాస్మోస్ ప్లానెటోరియం కూడా ఏర్పాటు కానుండటం శు భపరిణామమన్నారు.

మరోవైపు, గోదావరి, కృష్ణా నదుల నుంచి సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు అనుసంధానించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు పూర్వోదయ పథకం కింద ఉదారంగా నిధులు కేటాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, కేంద్ర సహకారంతో ఏపీ త్వరలోనే నిలదొక్కుకుని దేశ ప్రగతికి వెన్నెముకగా నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

**ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు**

**సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం**

**ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి**

**బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

హైదరాబాద్,,**నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):** , తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి




సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

ఉమ్మడిగా ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# పూలే సిద్ధాంతాలతో బహుజన హక్కుల కోసం ఉద్యమించాలి: సిపిఎం



**నర్సంపేట/నవంబర్28 (జర్నలిస్ట్ వార్త):** పూలే సిద్ధాంతాలతో బహుజన హక్కుల కోసం ఉద్యమించాలనిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్ అన్నారు. శుక్రవారంమహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి మహనీయులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన హక్కులను నేటి పాలకులు ప్రజలకు అందించకుండా ఉన్నారని తెలిపారు. పూలె ఆశయాలను ఆయుధంగా చేసుకొని ఉద్యమించాలన్నారు. అధర్మానికి మారుపేరైన మనుధర్మ శాస్త్రంతో దేశ మూలవాసులను విద్య, ఆస్తి, అధికార, ఆత్మగౌరవం నుండి దూరం చేసిన చరిత్రను 180 ఏళ్ల క్రితం పూలే అధ్యయనం చేసి, బహుజన ఐక్యత, విద్య ప్రాముఖ్యతపై ఉద్యమం చేసినట్టు వివరించారు. పూలే మహిళల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మహనీయుడని, అంటరానితనం, కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. చిన్న వయసులోనే సావిత్రిబాయి పూలేను వివాహమాడి చదువు నేర్పించి, దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారు. జ్యోతిరావు పూలే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు గురువుగా ఉంటూ కులవివక్షత, అంటరానితనం పై అనేక ఉద్యమాలు నడిపారు. మహిళలకు చదువుకునే హక్కు, ఓటు హక్కు, సమానత్వం కోసం పోరాడిన ఉన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే" అని అన్నారు. అతను బిజెపి ప్రభుత్వ పాలనపై ప్రస్తావిస్తూ, "రాజ్యాంగ హక్కులు, కార్మిక హక్కులు ప్రమాదంలో ఉన్నాయి. కులాల, మతాల మధ్య విభజన పెంచుతూ మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రజలు పోరాడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, స్వప్న, ఉదయగిరి నాగమణి, సరిత, యాక లక్ష్మి, సంతోష్, రవి, ఎడ్ల శివకుమార్, ఐటిపాముల వెంకన్న, వీరన్న, ప్రశాంత్, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం పరిశీలనలో అధికారులు

### - రైతులకు మద్దతు ధరపై సూచనలు





**హనుమకొండ బ్యూరో /ధర్మసాగర్, నవంబర్ 28: (జర్నలిస్ట్ వార్త)** ధర్మసాగర్ మండలం నారాయణగిరి లోని వరికొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఏడీఏ ఆదిరెడ్డి వ్యవసాయ అధికారి రాజేష్ పరిశీలించారు. పరిశీలనలో వారు రైతులతో సమావేశమై, నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. తగిన నాణ్యతలో ధాన్యం సమకూర్చడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని వారు అన్నారు. తదుపరి కార్యక్రమంగా, కేంద్ర పరిసరంలోని ఎరువుల దుకాణాలను పరిశీలించి రికార్డులు సమయానుగుణంగా అప్డేట్ చేయాలని అధికారులు అధికారులకు సూచించారు. వీటితో, పాడి కొనుగోలు కేంద్రాల పనితీరు సమర్థవంతంగా కొనసాగించాలని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ మోసానికి గ్రామాల్లో బుద్ధిపాఠం చెప్పాలి

### -నాగెల్లి వెంకట నారాయణ



**నర్సంపేట/నవంబర్28 (జర్నలిస్ట్ వార్త):** స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి అని బి.ఆర్.ఎస్. పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకపోవడం వల్ల గ్రామాల్లోని అన్ని వర్గాల ఓటర్లు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరు స్వామి, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, మండల శ్రీనివాస్ నాగశెట్టి, ప్రసాద్ పెండెం వెంకటేశ్వర్లు, పెండ్యాల యాదగిరి దేవుడు, సదానందం, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, పాలడుగుల రమేష్, మద్దెల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### నర్సంపేట ఎమ్మెల్యే తుంటి మాధవరెడ్డి





**నర్సంపేట/నవంబర్28 (జర్నలిస్ట్ వార్త):** ముదిరాజ్ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే తుంటి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారంనర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవనం ఘనంగా ప్రారంభమైంది. ప్రభుత్వ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ కొత్త భవనాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంఘం అభివృద్ధి, మత్స్యకారుల ఉపాధి పురోగతికి భవనం ఎంతో ఉపయుక్తం కానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, పిఎస్‌సిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి, నియోజకవర్గ నాయకులు, ముదిరాజ్ కుల సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సర్పంచ్ నామినేషన్ దాఖలు చేసిన కౌడగాని రాజేష్ ఖన్నా



**వర్ధన్నపేట/నవంబర్ 28 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలంలో సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ఉత్సాహభరితంగా కొనసాగింది. మొదటి విడత నామినేషన్లలో భాగంగా కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పదవికి కౌడగాని రాజేష్ ఖన్నా ల్యాబార్తి గ్రామంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు సమయంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల తన కట్టుబాటును తెలియజేస్తూ రాజేష్ ఖన్నా గ్రామ ప్రజలకు ముఖ్యపనులు, ప్రాధాన్యాంశాలు వివరించారు. తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య సదుపాయాలు, వెలుగు మార్గాల ఏర్పాటు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని హామీ ఇచ్చారు. కొత్తపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. నామినేషన్ అనంతరం మద్దతుదారులు ర్యాలీగా అతనికి తమ ఐక్యతను తెలియజేశారు. గ్రామంలో సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల మద్దతు ఆశిస్తున్నానని రాజేష్ ఖన్నా తెలిపారు.

# కటుదిట్టమైన ఏర్పాట్లతో గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ.

## సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు

**జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో మొదటి విడత నామినేషన్ల ఘట్టం**

**ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**చిమ్మపూడి, కోయచెలక గ్రామ పంచాయతి కార్యాలయంలో మొదటి విడత పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్**



**ఖమ్మంబ్యూరో/ నవంబర్28(జర్నలిస్ట్ వార్త):** ఎన్నికల నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మొదటి విడత గ్రామ పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిశీలించారు.

చిమ్మపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కోటపాడు, చిమ్మపూడి, కోయచెలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేగులచెలక, కోయచెలక, శివాయిగూడెం గ్రామాల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూలి ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశం సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు.

నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కర పత్రాలు, గోడపత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు అవగాహకు హెల్ప్ డెన్స్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, లింగనాయక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



**హన్మకొండబ్యూరో/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):** హన్మకొండలోని క్యాంప్ కార్యాలయంలో నూతనంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన ఇనుగాల వెంకటరామిరెడ్డిని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించి పార్టీ బలోపేతం కోసం ఆయన చేపట్టబోయే బాధ్యతలపై రవీందర్‌రావు విశ్వాసం వ్యక్తం చేశారు. వెంకటరామిరెడ్డి నియామకంతో జిల్లా పార్టీలో నూతనోత్సాహం నెలకొన్నట్లు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో పురుషుల కంటే మహిళ ఓటర్లు ఎక్కువ...






**సత్తుపల్లి/నవంబర్28(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికలు వేళ ఖమ్మం జిల్లాలో పలు మండలాల్లో పురుషుల కంటే మహిళ ఓటర్లు సంఖ్య ఎక్కువగా ఉంది. తాజా ఓటర్ వివరాల ప్రకారం నేలకొండపల్లి లో అత్యధికంగా 2, 150మంది మహిళ ఓటర్లు అదనంగా ఉన్నారు. రఘునాదపాలెం 1,946, కూసుమంచి 1,645, చింతకాని1,733, ఖమ్మం రూరల్, సత్తుపల్లి, ఎర్రూపాలెం, తల్లాడ,భోనకల్, పెనుబల్లి, కొణిజర్ల,సింగరేణి వంటి 12 మండలాల్లో పురుషుల కంటే మహిళ ఓటర్లు అధికం గా ఉన్నారు.

**సర్పంచ్ ఎన్నికలలో తొలిసారి నోటా!** గ్రామ పంచాయితీ ఎన్నికల లో సరికొత్త సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికలలో తొలిసారి ఓటర్లకు నన్ ఆఫ్ ద అబౌ(నోటా) అవకాశాన్ని కల్పించారు. బ్యాలెట్ పత్రం పై అభ్యర్థుల గుర్తుల తో పాటు నోటా గుర్తును కూడా ముద్రిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుచున్న సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థుల్లో ఎవరకి ఓట్ వేసేందుకు సిద్ధం గా లేకపోతే ఆ ఓటర్ నోటా కు ఓట్ వేయవచ్చు.

## జ్యోతిరావ్ పూలే జీవితం అందరికీ ఆదర్శం : ప్రణవ్

### - విద్య సమాన హక్కు అని నినదించిన వ్యక్తి.

**- ఆయన ఆశయాలు అందరికి స్ఫూర్తిదాయకం.**

**- హుజురాబాద్ లోనీ ఒక సర్కిల్ కు పూలే పేరు.**

**- 1కోటి.50లక్షలతో హుజురాబాద్ పట్టణంలోని 4 జంక్షన్ ల అభివృద్ధికి కృషి.**



**హుజురాబాద్/ నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):** సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహొన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం 136వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సివిల్ హాస్పిటల్ ముందు గల ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని,ఆది అందరి హక్కు అని,అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని,ఆయన స్ఫూర్తితో హుజురాబాద్ నియోజకవర్గంలోనీ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఇటీవల విడుదల అయిన 15కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలో కోటి ముప్పై లక్షలతో 4 ప్రధాన చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామని దాంట్లో ఒకదానికి జ్యోతి బా పూలే పేరు పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పూలే అభిమానులు,పలు సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ టి బృందం అప్రమత్తం గా ఉండలి

**-ఏసిపి వసుందర యాదవ్.**

**సత్తుపల్లి/నవంబర్28(జర్నలిస్ట్ వార్త):**



ఎస్ ఎస్ టి బృందం అప్రమత్తం గా ఉండలని ఏసిపి వసుందర యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని ఎస్ఎస్‌టీ తనిఖీ కేంద్రాన్ని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్‌సందర్శించి బృందం పనితీరును పరిశీలించారు. వాహనాల తనిఖీల విధానం, సిబ్బంది బాధ్యతల పంపిణీ, వీడియో చిత్రీకరణతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తున్న తీరు గురించి ఆమె సమీక్ష నిర్వహించారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి తనిఖీ పారదర్శకంగా జరిగేలా చూడాలని, ఎన్నికలకు సంబంధించి ఏ రకమైన ఉల్లంఘన జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్‌టీ బృందానికి ఆమె సూచించారు. ప్రతిక్షణం అప్రమత్తం గా ఉండలని సిబ్బందికి తెలిపారు.

## పూలే విగ్రహానికి ఘనమైన నివాళులు



**ఖమ్మం బ్యూరో /నవంబర్28 (జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం నగరంలో స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే చౌక్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే 135 వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహా లకు పూలదండలు వేసి గణ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ ఖమ్మం బీసీ సంఘం నాయకుల కత్తి నెహ్రూ గౌడ్ . ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి ఖమ్మం జిల్లా కార్యదర్శి . ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జి కనకం జనార్ధన్ మాదిగ ఖమ్మం జిల్లా గౌడ సంఘం కార్యదర్శి లింగయ్య గౌడ్ ఎం ఎస్ పి ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు సిరిపురపు బొందయ్య మాదిగ బొబ్బిలి నాగరాజు మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్

**భూపాలపల్లి/నవంబర్28 (జర్నలిస్ట్ వార్త):**

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి%-%భద్రతలపై కఠిన పర్యవేక్షణ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘానిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు



గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల సందర్భంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ గణపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ మరియు గణపురం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్, పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా మరియు శాంతియుతంగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛిత పరిణామాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు భరోసా కల్పించే వాతావరణం సృష్టించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచే ప్రయత్నం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు,అని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్ మరియు క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు.అలాగే, ఎన్నికల నేపథ్యంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను సూచించారు.

# రైతులకు పరిహారం చెల్లించే విత్తన చట్టం చేయాలి

**కార్పొరేట్ విత్తన కంపెనీల అనుకూల నిబంధనలు తొలిగించాలి**

**రాష్ట ప్రభుత్వ నియంత్రణ లో విత్తన సరఫరా ఉండాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**




**ఖమ్మంబ్యూరో/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త)::**నాణ్యత లేమి, నకిలీ విత్తనాలతో దిగుబడులు తగ్గి నష్టపోయే రైతులకు పరిహారం కంపెనీలు, ప్రభుత్వాలు చెల్లించే భాధ్యత వహించే విత్తన చట్టం రూపొందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.

శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా విత్తన బిల్లు 2025 పై అభిప్రాయ సేకరణ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ 1966 విత్తన చట్టం,1983 విత్తన నియంత్రణ ఉత్తర్వుల స్థానం లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా విత్తన బిల్లు 2025 రైతుల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. విత్తన నాణ్యత లోపం తో, నకిలీ విత్తనాలతో పంట దిగుబడి లేకపోవడం మూలంగా రైతులకు నష్టం జరిగినప్పుడు పరిహారం పొందే అవకాశం సరళతరం గా ఉండాలి అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదా లో 1966 చట్టం లాగానే కోర్టులు ద్వారా పరిహారం అంటే సంవత్సరాల తరబడి సమయం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో నూతన చట్టం లో జిల్లా స్థాయి విత్తన పరిహార కమిటీ ఏర్పాటు చేసి తక్కువ సమయంలో రైతులకు పరిహారం అందించే నిబంధన చేర్చాలని సూచించారు.ప్రభుత్వం వద్ద నమోదు చేసి , అనుమతి పొందిన విత్తనాల తో రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వాలు, విత్తన కంపెనీలు పరిహారం అందించాలి తప్ప విత్తన డిస్ట్రిబ్యూటర్స్, డీలర్ల ను భాధ్యత చేయడం సమంజసం కాదని అన్నారు, ప్రభుత్వ రిజిస్ట్రీ లో నమోదు చేయకుండా కంపెనీలు రైతులకు విత్తనాలు విక్రయం చేసే సరఫరాదారులు పై కఠిన చర్యలు నిబంధనలు పొందపరచాలి అని అన్నారు, ప్రభుత్వ రిజిస్ట్రీ అనుమతి, నమోదు ఉల్లంఘనలకు రెండు లక్షల నుంచి పది లక్షల జరిమానా ముసాయిదా లో పొందుపరచడం జరిగింది అని జరిమానా తోపాటు క్రిమినల్ చర్యలు తీసుకోవాలి అని సూచించారు, ప్రభుత్వం నుంచి అనుమతి పొందని కంపెనీల విత్తనాలను డీలర్లు సరఫరా చేస్తే కూడా లైసెన్స్ రద్దు తోపాటు క్రిమినల్ చర్యలు ఉండాలని అన్నారు. లైసెన్స్ డీలర్లు తో సంబంధం లేకుండా కంపెనీల విత్తనాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల పై పిడి యాక్ట్ నమోదు తోపాటు అస్తుల జప్తు లాంటి కఠిన చర్యలు ఉండాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ రిజిస్ట్రీ లో నమోదు చేసిన కంపెనీలు రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం వద్ద నమోదు, అనుమతి లేకుండా ఆటోమేటిక్ విత్తనాలు రైతులకు సరఫరా చేసే విధానాన్ని పూర్తి గా ముసాయిదా బిల్లు నుంచి తొలిగించాలని కోరారు . వ్యవసాయం రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం కాబట్టి విత్తన నియంత్రణ సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని అన్నారు. విదేశీ కార్పొరేట్ కంపెనీలు నియంత్రణ కి అవసరమైన నిబంధనలు విత్తన చట్టం లో ఉండాలని సూచించారు. వ్యవసాయం లో ప్రాధమిక యున్ప్ ట్ విత్తనం అని , సరైన విత్తనం రైతులకు సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు, మలేషియా,ఇండోనేషియా నుండి దిగుమతి చేసుకున్న పామాయిల్ విత్తనాలు నాసిరకం కావడం వల్ల గెలలు రాకపోవటంతో వేలాది ఎకరాల విస్తీర్ణంలో పంట తొలిగిస్తున్న రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోవడం తోపాటు శాస్త్రవేత్తల నివేదిక కూడా ప్రభుత్వం బహిరంగ పర్చలేదు అని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తన ముసాయిదా బిల్లు పైన రైతులు నుంచి, రైతు ప్రయోజనాలు ఆశించే వ్యక్తులు, సంస్థలు నుంచి వచ్చిన అభిప్రాయాలు సలహాలు సూచనలు కేంద్ర ప్రభుత్వం కు పంపి ముసాయిదా బిల్లు మార్పులకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య, వాసవి శ్రీ,సరిత, టి కరుణశ్రీ,,రైతు ప్రతినిధులు సంక్రాంతి నర్సయ్య, మందడపు సుధాకర్, రామారావు, డీలర్లు అసోసియేషన్ అధ్యక్షులు మనోహర్ మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు

## ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు

# పట్టించుకోని అధికారులు

**తల్లాడ/నవంబర్28(జర్నలిస్ట్ వార్త):**

తల్లాడ పక్కనే ఉన్న పెద్దగుంట ఉండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు గ్రామ ప్రజలు బాటసారిలు నిత్యం రద్దీగా ఉన్న రహదారి వైరా తల్లాడ గ్రామాలు ప్రాంతాలకు వెళ్లే రహదారి పెద్ద గుంటగా ఏర్పడాయి.ప్రమాదపు అంచుల్లో. బాటసారులు. ప్రయాణికులు ఏ క్షణం ఏమవుతుందో.భయం.. భయం.ఆర్ అండ్ కనిపించిందంటూ విమర్శిస్తున్నారు.ఇటీవల కురిసిన



వర్షాలు కారణంగా వరద తాకిడి అధికంగా ఉండటంతో కేశపురం మధ్యలో తాత్కాలికంగా మిగతా వాటిని పూర్తి చేశారు ఇదిలా ఉంటే భయాందోళన స్థితిలో ఆ ప్రజలు ఉన్నారు... ఆర్ అండ్ బి అధికారులువిమర్శలు వినిపిస్త.. అటుగా ప్రయాణించాల్సిన ప్రజలు ఆందోళన ,ఎవరి ప్రాణం పోతే మాకెందుకు అని స్వార్థపూరిత ఆలోచనతో ఇటువంటి . అభివృద్ధికి ఆటంకంగా నిరోధకాలుగా మారుతున్నారని విమర్శలు వస్తున్నాయి, ప్రామాణాలు పాటించకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులు పై గ్రామ సెక్రెటరీ పైచర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రయాణికులుకోరుతున్నారు..

# పాత్రికేయులకు ఏది భరోసా.....!

## -వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా జిల్లా కో కన్వీనర్ సుమన్ రెడ్డి.

**బయ్యారం/ నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):**

పాత్రికేయులుగా పనిచేస్తున్న వారందరికీ సామాజిక పెన్షన్ల మాదిరిగా పెన్షన్ సదుపాయం కల్పించాలని వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ సంకపల్లి సుమన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమస్యల గురించి వారు మాట్లాడుతు సంక్షేమ పథకాలతో పేరుపొందిన తెలంగాణ రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమాన్ని మాత్రం పక్కన పెడుతున్నట్లు ఉందని అన్నారు.ఉద్యోగ భద్రత,నెలవారీగా వేతనం వస్తుందన్న గ్యారెంటీ లేకుండా జీవితాన్ని గడిపే పాత్రికేయులు ఎక్కువగా మంది ఉన్నారనీ,మన రాష్ట్రంలో అక్షరాన్నే నమ్ముకుని ఉన్న వేలాదిమంది పాత్రికేయుల ఆర్థిక పరిస్థితి అసంఘటిత కార్మికుల కంటే తీసికట్టుగా తయారైందన్నారు.నిజానికి,మన రాష్ట్రంలో తప్ప దేశంలో మరో 19 రాష్ట్రాలు పాత్రికేయులకు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వం అత్యధికంగా నెలకు రూ.ఇరవై వేల చొప్పున పెన్షన్.



60 ఏళ్ళు పైబడిన పాత్రికేయులకు అందజేస్తోంది.అసోం నెలకు రూ.ఐదు వేలు,ఛత్తీస్గఢ్ పది వేలు,గోవా పది వేలు, హరియాణా పది వేలు,మన పొరుగునే ఉన్న కర్ణాటక పది వేలు,కేరళ పదకొండు వేలు చెల్లిస్తున్నాయి.పంజాబ్ లో పన్నెండు వేలు, రాజస్థాన్ లో పదిహేను వేలు, తమిళనాడులో పన్నెండు వేలు,త్రిపురలో పది వేల చొప్పున విశ్రాంత జీవితం గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్స్ అందచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం వందల కోట్ల నిధులతో లక్షలమందికి సామాజిక పెన్షన్లు అందచేస్తున్నాయి.అయితే అరకొర ఆదాయంతో జీవితాన్ని గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్ వసతి కల్పించడానికి మాత్రం ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి.తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో పాత్రికేయులకు పెన్షన్ ఇస్తామంటూ వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుంది.ప్రభుత్వం ఇప్పటికైనా ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లు పెన్షన్ విధానాన్ని మన రాష్ట్రంలో అక్షరాన్ని నమ్ముకొని,సమాజానికి మార్గదర్శనం చేస్తున్న పాత్రికేయులకు పాలకులు అండనివ్వాలనీ వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# మైలారం గ్రామ రాజకీయాల్లో సంచలనం

**బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ కీలక నేత కాంగ్రెస్ పార్టీలోచేరిక..**



**రాయపర్తి/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తిమండలం మైలారంగ్రామంలో స్థానిక ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఊహించని మలుపు తిరిగింది. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పేరేటి యాదవ రెడ్డి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ మైలారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మినేని రాజిరెడ్డి ఈదులకంటి మైపాల్ రెడ్డి బండ యాదగిరి కోల యాకయ్య యూత్ టౌన్ అధ్యక్షులు పీరాని ప్రవీణ్ పాల్గొన్నారు

## ఆశయాలను అనుసరించినప్పుడే జ్యోతి బాపూలేకు నిజమైన నివాళి.

### -పెద్దినేని వెంకటేశ్వరరావు.



**బయ్యారం/నవంబర్ 28( జర్నలిస్ట్ వార్త):** సంఘ సంస్కర్త, మహిళా అభ్యుదయాలకు పాటుబడిన మహాత్మ జ్యోతిబాపూలేకు వర్ధంతి సందర్భంగా దండలు వేసి నివాళులర్పించడం కాదు..ఆయన ఆశయాలను పాటిస్తూ పాటింప చేస్తూ అనుసరించడమే నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళు అవుతారని పెద్దినేని వెంకటేశ్వరరావు అన్నారు..రాజ్యాంగ రచయిత అంబేద్కర్ కి గురువులా వ్యవహరించిన జ్యోతిబాపూలే మూఢనమ్మకాలను కాదని మహిళలు చదువుకుంటే కుటుంబము,దేశము అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడని మహిళా చదువుల కోసం తన భార్యనే ఉపాధ్యాయురాలిగా నియమించి ఆడవారికి చదువు చెప్పడానికి పాటుబడిన వ్యక్తి అని వారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చిన గౌరవ నివాళులు అని వారు అన్నారు.

# దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**రాయపర్తి/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):**దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని కొండూరు గ్రామంలో దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజవర్గ ఇన్చార్జి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు దైవారాధన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ దైవ భక్తిని కలిగి ఉండాలని అన్నారు.దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి సర్పంచ్ అభ్యర్థిగా సయేంద్రబిక్షపతి నామినేషన్



**రాయపర్తి/ నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని రాయపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గారే సయేంద్రబిక్షపతి నామినేషన్ దాఖలు చేశారు.శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.ముందుగా డప్పు చప్పులతో తన అనుచరులతో కలసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.మండల వ్యాప్తంగా 13 క్లస్టర్ లలో రెండోరోజు 39 మంది సర్పంచ్,58 మంది వార్డు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి కిషన్ తెలిపారు.

# మాజి మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు





**రాయపర్తి/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గుగులోత్ సోమన్న,నాయకురాలు పుల్ల కల్పన శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు గాడిపెల్లి రాజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్ గౌడ్, కర్ర రవీందర్ రెడ్డి,లేతాకుల రంగారెడ్డి,లెథాకుల మధుకర్ రెడ్డి, గారే నర్సయ్య, పోగులకొండ వేణు, చందు రాము, చందు సతీష్,గుగులోత్ బోజ్యా,సంకినేని ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే వారికి తగు సూచనలు

**తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి..**



**తల్లాడ/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త ):** తల్లాడ మండలం లో ఎన్నికలకు పోటీలు చేసే వారికి తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి శుక్రవారం పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కర పత్రాలు, గోడపత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు అవగాహకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు.
ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

## శివునిపల్లి సబ్ స్టేషన్ ను సందర్శించిన డిఈ సారయ్య





**స్టేషన్ ఘన్ పూర్/ నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):**స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పల్లి సబ్ స్టేషన్ ను, కలెక్షన్ సెంటర్ ను ఎన్పీడీసీఎల్ డి ఈ ఆపరేషన్స్ స్టేషన్ ఘన్పూర్ బి సారయ్య శుక్రవారం రోజున మొదటిసారి సందర్శించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ విద్యుత్ కేంద్రాల్లో, ఉప కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరా పనితీరును ఎప్పటికప్పుడు గమని స్తూ ఉండాలని అన్నారు.విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ అధికారు లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయంఏర్పడినా సంబంధి త అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.వినియోగదారులు బకాయిలులేకుండా విద్యుత్ బిల్లు లు సక్రమంగా చెల్లించాలని, భద్రతా సూత్రాలను పాటి స్తూ ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ శివకుమార్, లైన్మెన్ గబ్బెట సుధాకర్, ఏ ఎల్ ఎంలు వెంకటేష్, కుంభం రాములు, కట్టర్ గుర్రం (డాన్) సురేష్, అజయ్, కాంట్రాక్టర్ చల్ల రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలి

**... బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్**




**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):** సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకో వాలని బిజెపి పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.చిల్పూర్ మండలం కృష్ణాజిగూడెం గ్రామంలో ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా బీజేపీ నుండి ఉరడి రాజు ముదిరాజ్ ,దేశాయ్ తండా బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా భూక్య అనిల్ నాయక్ శుక్రవారం జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ముఖ్యఅతిధిగా హాజరై నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, నాయకులు సాదం రామ రాజుయాదవ్, భీమన్న యాదవ్, పిట్టల రమేష్, శైలేష్ గౌడ్,ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ జనగాం గోధుమల అశోక్ , జనగామ జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రడ పాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

**యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం:మంత్రి పొంగులేటి**

**మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

**సీతక్క,కొండా సురేఖ,ఎంపీ బలరాం నాయక్**



**నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):(మేడారం):**ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి,రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టామని వీటిని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ప్రకటించారు.మేడారం జాతర నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీతక్క,ఎంపీ బలరాం నాయక్ తదితరులతో కలిసి వివిధ నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ,పగిడిద్దరాజు,గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.
రోడ్ల నిర్మాణ పనులు,డివైడర్లు, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి కావడానికి 24 గంటలు నిరంతరం పనిచేయాలన్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3వేల నుంచి 10వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రయాణంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా మేడారానికి వచ్చే ప్రధాన రహదారిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కోట్లాది మంది భక్తివిశ్వాసాలతో ముడిపడిఉన్న ఈ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేస్తామన్నారు.
కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం..గద్దెల దర్శనం,బంగారం (బెల్లం)సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ప్రధానంగా గుడి ప్రాంగణంలో చేస్తున్న అభివృద్ధి పనులను,జంపన్న వాగు,స్తూపం నుండి బస్టాండ్ వరకు జరిగే రోడ్ల విస్తరణను పరిశీలించారు. జంపన్న వాగు అభివృద్ధి,సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతి నిర్మాణం,ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు,ఆదివాసీ పెద్దల సూచనలతో చేపడుతున్నామని చెప్పారురెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోందని భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో



ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజు,ఆర్ %డ%బి ఈ ఎన్ సీ మోహన్ నాయిక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానొత్ రవి చందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్, మండల మాజీ అద్యక్షులు జాలపు అనంత రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

